ప్రజాశక్తి
శనివారం 28 అక్టోబర్ 2023
5
శ్రీ సత్యసాయి



రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు రూ 5లక్షల ఎక్స్‌గ్రేషియా

ఎమ్మెల్యే శంకరనారాయణ

ప్రజాశక్తి -పెనుకొండ

చిక్‌బళ్లాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియాను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించారని పెనుకొండ ఎమ్మెల్యే శంకరనారాయణ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గురువారం కర్నాటక రాష్ట్రం చిక్‌బళ్లాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ ఐదు లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. త్వరలో శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుతో కలిసి మృతుల కుటుంబాలకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ. 5 లక్షలను అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

పేదల గుడిసెల తొలగింపు అన్యాయం

అధికారుల తీరుకు నిరసనగా రాస్తారోకో
ఆందోళనను అడ్డుకున్న అధికారులు,
ఉద్రిక్త పరిస్థితుల నడుమ నాయకుల అరెస్టు
గాయపడిన నాయకులను ఆసుపత్రికి తరలింపు



పేదల గుడిసెలు జెసిబితో తొలగిస్తున్న దృశ్యం



రాస్తారోకోలో మాట్లాడుతున్న ఇఎస్ వెంకటేష్

ప్రజాశక్తి -పెనుకొండ

పెనుకొండలోనిమడకశిర రోడ్డులో ప్రభుత్వ స్థలంలో పేదలు వేసుకున్న గుడిసెలను అధికారులు తొలగించడంపై పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రెవెన్యూ, పోలీసు అధికారులు నిర్దాక్షిణ్యంగా పేదల గుడిసెలను తొలగించి అడ్డగించిన వారిని అరెస్టు చేసి సామగ్రిని తగులపెట్టారు. ఈ నేపథ్యంలో అధికారుల తీరుపై సిఐటియు, వ్యకాసం, కెవిపిఎస్ నాయకులు, పేదలు శుక్రారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో రహదారిపై మానవహారం నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఇఎస్. వెంకటేష్, వ్యకాసం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు లేక అద్దె ఇళ్లలో ఉంటున్న పేదలు ఇంటి బాడుగలు చెల్లించలేక ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుంటే అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎందుకు కడుపు మంట అని ప్రశ్నించారు. ఇళ్ల స్థలాలు లేని పేదలు సచివాలయాల్లో అర్జీలు పెట్టుకున్న 90 రోజుల్లో ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని అది పట్టణంలో అమలు కాలేదని అన్నారు. పట్టణంలో ఇళ్ల స్థలాలు లేని పేద ప్రజలు ఇళ్ల స్థలాల కోసం అర్జీలు సమర్పించి నెలలు గడుస్తున్న ఇళ్ల స్థలాలు ఇవ్వలేదన్నారు. దీంతో పేద ప్రజలు ఇంటి బాడుగలు చెల్లించలేక ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని అక్కడే జీవనం సాగిస్తున్నారన్నారు. గుడిసెలు వేసుకున్న చోట ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్షలు, నిరసన కార్యక్రమాలు, ధర్నాలు చేపట్టామని అధికారులకు, ప్రజాప్రతినిధులకు, వినతి పత్రాలు కూడా సమర్పించామని అన్నారు. అయితే పేదల పట్ల కనికరం చూపకుండా నిర్దాక్షిణ్యంగా పేద ప్రజలు అష్ట కష్టాలు పడి వేసుకున్న గుడిసెలను రెవెన్యూ అధికారులు, పోలీసులతో కలిసి గుడిసెలను తొలగించి గుడిసెల సామాగ్రిని ఒకచోట వేసి తగలబెట్టడం శోచనీయమన్నారు. పేద ప్రజల పట్ల అధికారులకు, ప్రజాప్రతినిధులకు కనికరం లేకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఊళ్లు నిర్మిస్తున్నామని ప్రకటిస్తున్నారని ఆచరణలో మాత్రం పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు లేని పరిస్థితి ఉందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే శంకర్ నారాయణ సైతం పేద ప్రజల కష్టాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి పేద ప్రజలు గుడిసెలు వేసుకున్న చోట ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పేద ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈనేపథ్యంలో నాయకులు, పేదల చేస్తున్న ఆందోళనను పోలీసులు అడ్డుకున్నారు. నాయకులను బలవంతంగా అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా మహిళలు అడ్డుకున్నారు. ఈ సందర్భంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ స్పృహ తప్పి రోడ్డుపై పడిపోయారు. వెంటనే నాయకులు ఆటోలో ప్రవీణ్‌ను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.అదేవిధంగా కెవిపి ఎస్ జిల్లా నాయకులు రమణను కూడా ఆసుపత్రికి తరలించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్, సోమందేపల్లి సిపిఎం నాయకులు వెంకటేష్ తదితరులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించడంతో మహిళలు స్టేషన్ వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. నాయకులు నారాయణ, తిప్పన్న, బాబయ్యను అరెస్టు చేసి కియా పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఆసుపత్రిలో కెవిపిఎస్ నాయకులు హనుమయ్య మీడియాతో మాట్లాడుతూ పట్టణంలో ఇళ్ల స్థలాలు లేని పేదలు గుడిసెలు వేసుకుని గుడిసెల్లో కాపురం ఉంటున్నారని అయితే రెవెన్యూ అధికారులు పోలీసుల ద్వారా గుడిసెలను బలవంతంగా తొలగించి తొలగించిన గుడిసెల సామాగ్రిని తగలబెట్టడం దారుణమని అన్నారు. పేద ప్రజలకు అండగా ఉన్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి సోమందేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారన్నారు. గుడిసెల తొలగింపును నిరసిస్తూ ఎన్టీఆర్ సర్కిల్ వద్ద శాంతియుతంగా నిరసన చేస్తున్న నాయకులను బలవంతంగా అరెస్టులు చేసి భయభ్రాంతులకు గురి చేయడం తగదన్నారు. గుడిసెల తొలగింపు సందర్భంగా మహిళలు షబీనా, సౌమ్య తదితరులకు రక్తగాయాలు అయ్యాయని అన్నారు. పేద ప్రజలకు న్యాయం జరిగేంత వరకు సిపిఎం వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పన్న, రంగప్ప, మహిళలు, ప్రజలు, ఇళ్లు లేని పేదలు పాల్గొన్నారు.



నాయకులను బలవంతంగా అరెస్టు చేస్తున్న పోలీసులు



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కరువు జిల్లాగా ప్రకటించాలి : ఎపిరైతుసంఘం

ప్రజాశక్తి బత్తలపల్లి

అనావృష్టి పరిస్థితుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఈ నేపథ్యంలో సత్యసాయి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని ఎపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతుసంఘం ఆధ్వర్యంలో రైతులు, నాయకులు శుక్రవారం తాడిమర్రి తహశీల్దార్‌కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జంగాలపల్లి పెద్దన్న మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా పంటలు పండక రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాలేదన్నారు. మూడు సంవత్సరాలు నుండి పంట చేతికొచ్చే సమయానికి పకృతి వైపరీత్యాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రైతులను అన్ని విధాల ఆదుకుంటామన్న ప్రభుత్వం నామమాత్రపు సాయం కొందరికి చేసి చేతులు దులుపుకుంటోందని విమర్శించారు. పంటల సాగు కోసం చేసిన రైతుల అప్పులన్నింటినీ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పంట సాగుకు విత్తనాలు, ఎరువులు కోసం ఎకరానికి రూ.25 వేలకు పైగా ఖర్చుచేశారని అన్నారు. విత్తన సమయంలో వర్షం రాకపోవడంతో ఎక్కువమంది రైతులు విత్తనం వేయలేకపోవడంతో సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయిందని అన్నారు. పంట సాగు చేసిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 25వేలు నష్టపరిహారం చెల్లించాలని,సాగు చేసి పంటలు ఎండిపోయిన రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఎకరానికి రూ. 40వేలు అందించాలని డిమాండ్ చేశారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి పండ్ల తోటలు సాగు చేసిన రైతులు కూడా ఆర్థికంగా నష్టపోయారన్నారు. వారందరికీ ఎకరాకు రూ. 40వేలు నష్టపరిహారం చెల్లించాలన్నారు.మల్బరీ రైతులకు రావాల్సిన ఇన్సెంటివ్ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. పాడి రైతులకు 50శాతం సబ్సిడీతో పాడిపశువుల కొనుగోలుకు రుణాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణస్వామి, వెంకటస్వామి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఆర్ -2024 డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదల

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్



సమావేశంలో పాల్గొన్న నాయకులు, అధికారులు

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కన్ఫరెన్స్ హాల్ నందు ఎస్ ఎస్ ఆర్ – 2024 డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదల కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో డీఆర్వో కొండయ్య, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ ఎస్ ఆర్ – 2024లో భాగంగా జిల్లాలో 13,67,110 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. . డ్రాఫ్ట్ పబ్లికేషన్ లో భాగంగా ఓటర్ల జాబితాలో ఏవైనా క్లెయిమ్స్, అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 9వ తేదీ లోపు తెలియజేయాలన్నారు. వాటిని డిసెంబర్ 26వ తేదీ నాటికి మొత్తం పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. జనవరి 5వ తేదీ నాటికి ఫైనల్ పబ్లికేషన్ చేయడం జరుగుతుందన్నారు. ధర్మవరం వ్యవసాయ మార్కెట్ యార్డు నందు ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క రాజకీయ పార్టీల ప్రతినిధులు నిరంతరం పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మనోహర్ నాయుడు, సిపిఎం ఇంతియాజ్, గంగాధర్, వెంకటేష్, సిపిఐ వేమయ్య యాదవ్, ఆంజనేయులు, బీఎస్పీ రాయుడు, వైసిపి రంగారెడ్డి, టిడిపి రామాంజనేయులు, మనోహర్, జనసేన పార్టీ సుబ్బారామ్, అబ్దుల్, తిరుపతేంద్ర, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి-హిందూపురం

కొడికొండ చెక్‌పోస్టు లోని వికలాంగుల సంస్థ ఆధ్వర్యంలో బార్కేస్ సహకారంతో శుక్రవారం పట్టణంలోని బాలయేసు డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాకు ముఖ్య అతిథులుగా సమర్థనం ట్రస్ట్ రీజినల్ హెడ్ శ్రీనివాస్, డిఆర్‌డిఎ రామిరెడ్డి, బాలయేసు ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ సెక్రెటరీ శౌరి రెడ్డి హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో అమెజాన్, నేహా, టెక్ స్పోర్ట్స్, ఇన్నోవా, సింధూరి, ఓ ఎఫ్ ఎక్స్, మ్యాన్ పవర్, టీం లీప్స్, గ్రీన్ టెక్, వింధ్య కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాలో 250 హాజరు కాగా 80 మందికి ఉద్యోగాలు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలయేసు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జబీవుల్లాఖాన్, ఎపిఎస్ఎస్ డి సి కోఆర్డినేట్ సాయి వెంకటరమణ, సమర్థనం కొడికొండ సెంటర్ హెడ్ వెంకటేశ్వర్లు, మోబిలైజర్ మహేష్, ఉమ మహేష్, ట్రైనర్ కవిత, నరసింహులు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎరిస్వామి, వార్డెన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'నిజం గెలవాలి' యాత్రతో వైసిపిలో వణుకు : కందికుంట

ప్రజాశక్తి-కదిరి టౌన్



సమావేశంలో మాట్లాడుతున్న 'కందికుంట'

టిడిపి అధినేత చంద్రబాబు అరెస్ట్‌ను ఖండిస్తూ నారా భువనేశ్వరి చేపట్టిన 'నిజం గెలవాలి' యాత్రతో వైసిపిలో వణుకు పుడుతోందని నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని పివిఆర్ గ్రాండ్‌లో శుక్రవారం నిర్వహించిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో కందికుంట, నియోజకవర్గ పరిశీలకులు హరిప్రసాద్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. కందికుంట మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే బైపాస్ రోడ్డును కూడా పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేదని ఎద్దేవా చేశారు. ఒక్క చెరువుకైన నీళ్ల ఇచ్చిన పాపాన పోలేదన్నారు. అంతకుముందు 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా ట్రాక్టర్లతో కదిరి ఆర్అండ్‌బి బంగ్లా నుంచి మదనపల్లి రోడ్డులోని పివిఆర్ ఫంక్షన్ హాల్ వరకూ రైతుల ఆధ్వర్యంలో ట్రాక్టర్లతో భారీ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో మండలాల కన్వీనర్లు, పట్టణ అధ్యక్షుడు రైతు సంఘం నాయకులు, తెలుగు యువత నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

టిడిపి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్దాం

ప్రజాశక్తి-మడకశిర



సమావేశంలో మాట్లాడుతున్న 'గుండుమల'

టిడిపి మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్దామని నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి, పార్టీ పరిశీలకులు పార్థసారథిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి పిలుపునిచ్చారు. పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో శుక్రవారం గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. తిప్పేస్వామి మాట్లాడుతూ నవంబర్ 1వ తేదీ నుంచి 45 రోజుల పాటు 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టు, మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి గురుమూర్తి, రైతు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కెఎన్ పల్లి సురేష్, పట్టణ అధ్యక్షుడు మనోహర్, మండల కన్వీనర్లు మద్దనకుంటప్ప, లక్ష్మీనారాయణ, దాసిరెడ్డి, జిల్లా లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ రాధాకృష్ణ, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు భక్తర్, ప్రధాన కార్యదర్శులు, పుల్లయ్య చౌదరి, ఈరన్న, రంగేగౌడ్, శివకుమార్, నాగరాజు, కన్నా, నాగరాజు, భీమరాజు, రవికుమార్, కృష్ణమూర్తి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మీనాక్షి రామిరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికుడికి న్యాయం చేయాలి

ప్రజాశక్తి-హిందూపురం

తూమకుంట పారిశ్రామిక వాడలోని రోల్‌వెల్ కన్వేయర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో గాయపడిన కార్మికుడు కేఎన్ బాబుకు పరిశ్రమ యాజమాన్యం అన్ని విధాలా న్యాయం చేయాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికుడు బాబును కార్మిక సంఘాల నాయకులు శుక్రవారం పరామర్శించారు. అనంతరం ఒపిడిఆర్ శ్రీనివాసులు, తూమకుంట పారిశ్రామిక సంఘం గౌరవ అధ్యక్షులు రవికుమార్‌ల ఆధ్వర్యంలో కార్మిక శాఖ కార్యలయం వద్ద నిరసన తెలిపి, కార్మిక శాఖ అధికారికి వినతిని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు జబివుల్లా, మారుతీ రెడ్డి, తౌసీఫ్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల హర్షం

ప్రజాశక్తి-హిందూపురం

ఏపీపీఎస్సీ ఉద్యోగ నియామకాలలో వికలాంగులకు రిజర్వేషన్ శాతం పెంచడంపై గ్రామ వార్డు సచివాలయం వికలాంగుల ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ధర్మపురం సచివాలయంలో ఆ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి అశ్వర్థ, గ్రామ వార్డు సచివాలయం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జయ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జీవో నెంబర్ 77ను విడుదల చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు కాశీ విశ్వనాథ్, రామాంజినేయులు, శభరీష్ రెడ్డి, ధీరజ్, రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-హిందూపురం

వైసిపి ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దీపిక అన్నారు. ఈ మేరకు శుక్రవారం రూరల్ మండలం చెలివెందుల గ్రామంలో, పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన ప్రజాసంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఉపేంద్ర కుమార్ రెడ్డి, తహసీల్దార్ స్వర్ణలత, ఎంపిడిఒ నరేంద్ర కుమార్, ఇఒ ఆర్‌డి నటరాజ్, వైస్ ఎంపిపి రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రాము తదితరులు పాల్గొన్నారు.

కొత్త ట్రిబ్యునల్ రద్దు చేయాలి

ప్రజాశక్తి-హిందూపురం

కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో జరగనున్న ఎన్నికల్లో లబ్ది పొందడానికి తీసుకోచ్చిన కొత్త ట్రిబ్యునల్ వల్ల గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి వచ్చే తాగునీరు త్వరలో ఆగి పోయే ప్రమాదం ఉందని జలసాధన సమితి నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని చైతన్య సంస్థ కార్యలయంలో జలసాధన సమితి సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మొదట ప్రముఖ కవి జూపల్లి ప్రేమ్ చంద్‌కు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతు కొత్త ట్రిబ్యునల్ వలన రాయలసీమ ప్రాంతం ఎడారిగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు వలస నివారణల చర్యలు చేపట్టడం లేదన్నారు. రాయలసీమ ప్రజలు ముక్తకంఠంతో రాజ్యాంగ వ్యతిరేకమైన ఈ ట్రిబ్యునల్ రద్దు చేసే వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జగసాధన సమితి తరపున అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైతన్య గంగిరెడ్డి, తుమకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం అధ్యక్షులు సిఎ. రవికుమార్, చైతన్య సంస్థ నవీన్, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.



ప్ల కార్డులతో పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

బ్యాంకర్లకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలి : కలెక్టర్



బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

బ్యాంకర్లకు కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన చేరుకోవాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లతో పరిశ్రమలు, వ్యవసాయం, డిఆర్‌డిఎ, మెప్మా తదితర శాఖల అధికారులు సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై నవంబర్, డిసెంబర్ మాసాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆయా పథకాల క్రింద కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించి రుణాలు విరివిగా మంజూరు చేయాలన్నారు. జగనన్న తోడు, జగనన్న సురక్ష, పిఎం కిసాన్ నిధి, సిసిఆర్‌సి రుణాలు, ఎంఎస్ఎం పథకాల గురించి సమీక్షించారు. బ్యాంకర్లతో మాట్లాడి వచ్చిన దరఖాస్తులను బ్యాంకులకు పంపించి వాటిని మానిటరింగ్ చేసి అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయించాలని ఆదేశించారు. జగనన్న తోడు పథకం ద్వారా 8వ విడత జిల్లాలో డిసెంబర్ 31 నాటికి అర్హులందరికీ రుణాలు అందజేయాలన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 10,295 మందికి బ్యాంకు రుణాలు అందజేయాలని ఆదేశించారు. డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో మెప్మా పరిధిలో జగనన్న తోడు పథకం ద్వారా 4831 మంది లబ్ధిదారులకు రుణాలు అమలు చేయాలన్నారు. కౌలు రైతులకు బ్యాంకులనుంచి రుణాలు ఇప్పించేందుకు పంట సాగుదారుల హక్కుల కార్డులు జారీ చేసినట్లు చెప్పారు. వ్యవసాయ అధికారులు బ్యాంకర్లు కౌలు రైతులకు విరివిగా రుణాలు అందజేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు విరివిగా రుణాలు అందజేసి వారిని అభివృద్ధి చేసే విధంగా తగిన ప్రణాళికలు వేగవంతం చేయాలని తెలిపారు. డిసెంబర్ 31వ తేదీ నాటికి జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు రుణాలు అందజేయాలని బ్యాంకు మేనేజర్లను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో గొర్రెలు, మేకలు, కోళ్ల, పందుల పెంపకానికి సబ్సిడీ పథకాన్ని ప్రారంభించిందని పాడి పశువుల యూనిట్లను స్థాపించడంలో పెద్ద సంఖ్యలో రైతులను ప్రోత్సహించడానికి బ్యాంకర్లు ఆర్థిక సహాయం అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎల్‌డిఎం ఎవి. రమణ కుమార్, వ్యవసాయ అధికారి సుబ్బారావు, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, మెప్మా పీడీ విజయలక్ష్మి, నాబార్డ్ ప్రతినిధి అనురాధ, పశుసంవర్ధక శాఖ జెడి శుభదాస్, వివిధ శాఖల అధికారులు, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

ఓబులదేవరచెరువు : ప్రజాసమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. మండలకేంద్రంలోని వెంకటసాయి ఐటిఐ కళాశాలలో ఏర్పాటుచేసిన మండలస్థాయి జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. స్పందన కార్యక్రమంలో మండల స్థాయిలో 120 వినతి పత్రాలు రాగా అందులో ఇంటి నిర్మాణాలకు సంబందించి ఎక్కువ సమస్యలు ఉన్నాయని అన్నారు. మండలాల్లో స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు మండల సమస్యలు తెలుస్తాయని అప్పటికప్పుడు వాటిని పరిష్కరించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్, డిఆర్ఒ కె . కొండయ్య, ఆర్డీవో భాగ్య రేఖ , డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, హౌసింగ్ పీడీ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, జిల్లా, మండల, గ్రామస్థయి అధికారులతో పాటు ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను, మండల కన్వీనర్ కోళ్లకృష్ణారెడ్డి, సర్పంచులు బాబాఫక్రోద్దీన్, గోవింద్, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సొసైటీ అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి, మండల సర్పంచులు సంఘం అధ్యక్షులు జగన్ మోహన్ చౌదరి, మండల అగ్రీ అడ్వజరీ చైర్మన్ లక్ష్మిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి తుమ్మల శామీర్, జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యులు బాబా, జానీబాష, చిన్నప్పయ్య, మాజీ సర్పంచి సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు ఇచ్చేంత వరకూ భూపోరాటం ఆగదు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పెనుకొండలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేంత వరకూ భూపోరాటం కొనసాగిస్తామని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న, సిపిఎం పట్టణ కార్యదర్శి నాగార్జున స్పష్టం చేశారు. పెనుకొండ ప్రాంతంలో గుడిసెలు వేసుకున్న పేదలు, సిపిఎం నాయకుల అరెస్టును నిరసిస్తూ శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక కళాజ్యోతి సర్కిల్‌లో మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. పెద్దన్న, నాగార్జున మాట్లాడుతూ సిఎం జగన్ రాష్ట్రంలో ఇల్లు లేని వారెవరూ ఉండకూడదని, సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే 90 రోజుల్లో ఇంటి పట్టా ఇప్పిస్తామని చెప్పినా అధికారుల నిర్లక్ష్యం వల్ల పెనుకొండలో మూడేళ్లయినా పేదలకు పట్టాలు అందలేదన్నారు. దీంతో పేదలు గుడిసెలు వేసుకోగా వారితో పాటు సిపిఎం నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమ న్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాషా, సిఐటియు పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.ఆదినారాయణ, అయూబ్ ఖాన్, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరప్ప, రైతు సంఘం మండల అధ్యక్షుడు మారుతి, చేనేత కార్మిక సంఘం నాయకులు వెంకటస్వామి, లక్ష్మీనారాయణ షెక్షావలి పాల్గొన్నారు.



ధర్మవరంలోమోకాళ్లపై నిల్చొని నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం, రైతుసంఘం నాయకులు

సిపిఎం నాయకుల అరెస్టు సిగ్గుచేటు

కదిరి టౌన్ : పెనుగొండ పట్టణంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని 3 నెలల నుంచి భూ పోరాటం చేస్తున్న సిపిఎం నాయకులను పోలీసులు అరెస్టు చేయడం సిగ్గుచేటని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బడా సుబ్బిరెడ్డి, పట్టణ కార్యదర్శి జిఎల్ నరసింహులు ధ్వజమెత్తారు. సిపిఎం నాయకులు, కార్యకర్తల అరెస్టును ఖండిస్తూ, పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని, అరెస్టు చేసిన సిపిఎం నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ పేదలకు ఇళ్ల మంజూరులో ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని విమర్శించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని పెనుకొండలోని పేదలకు ఇంటి స్థలాలు కేటాయించి, అరెస్టు చేసిన సిపిఎం నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జగన్మోహన్, రామ్మోహన్, బాబ్‌జాన్, ముస్తక్, విజయ్, ఆంజనేయులు, నాగరాజు, చందునాయక్, తదితరులు పాల్గొన్నారు

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

నల్లచెరువు : అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి రమేష్ స్పష్టం చేశారు. పెనుకొండలో సిపిఎం నాయకుల అరెస్టును ఖండిస్తూ స్థానిక బస్టాండు కూడలిలో వ్యకాసం ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. రమేష్ మాట్లాడుతూ పేదల గుడిసెలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని శాంతియుతంగా చేస్తున్న దీక్షలను పోలీసులు భగ్నం చేసి నాయకులను అరెస్టు చేయడం అన్యాయమన్నారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, పేదల పక్షాన మరింత ఉధృతంగా పోరాటాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం

పెచ్చులూడుతున్న పాఠశాల భవనాలు

మడకశిర : మండల పరిధిలోని జమ్మనపల్లి, తురకవాండ్లపల్లి గ్రామాల్లో పాఠశాల భవనాలు పైకప్పు పెచ్చులూడి పడుతున్నాయి. దీంతో విద్యార్థులు ప్రమాదపుటంచున బిక్కు బిక్కుమంటూ చదువులు కొనసాగిస్తున్నారు. ఆయా గ్రామాల్లో తరగతి గది పైకప్పు పెచ్చులూడి ఇనుప కడ్డీలు కనిపిస్తున్నాయి. దీంతో ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందో అని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇకనైనా విద్యా శాఖ అధికారులు స్పందించి పాత భవనాలను వెంటనే తొలగించాలని కొత్త భవన నిర్మానాలు చేపట్టాలని విద్యా కమిటీ ఛైర్మన్ రంగప్ప, గంగాధర్, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మురళి బాబు డిమాండ్ చేశారు.

పైపులైన్ పనుల అడ్డగింత

సోమందేపల్లి : మండల పరిధిలోని నల్లగొండ, రాయనపల్లి పొలాల్లో శుక్రవారం రెవెన్యూ, హైవే అధికారులు పైపులైన్ వేయడానికి పూనుకోగా రైతులు హరి, రామకృష్ణప్ప, వెంకటేష్ ప్రసాద్ అడ్డుకున్నారు. రైతులు మాట్లాడుతూ ఈ భూమికి సంబంధించి వివాదం హైకోర్టులో నడుస్తుందని తెలిపారు. పైపులైన్ వేయడానికి తాము వ్యతిరేకం కాదని సబ్ డివిజన్ స్కెచ్‌ను సరిచేసి పనులు చేపట్టాలని విన్నవించినా అధికారులు పట్టించుకోలేదని వారు వాపోయారు. అధికారులపై చర్యలకు హైకోర్టుని ఆశ్రయిస్తామని తెలిపారు.

జనతాబీమా చెక్కు అందజేత

పెనుకొండ : ఇస్లాపురం సింగిల్‌విండో అధ్యక్షులు సల్లా సూర్యప్రకాశ్‌రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబానికి జనతా ఇన్సూరెన్స్ చెక్కు అందజేశారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని వెంకటగిరి పాళ్యంకు చెందిన టి.ఈశ్వరప్ప కుమారుడు శివయ్య 44వ జాతీయ రహదారిపై పాల సముద్రం క్రాస్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతడు ఇస్లాపురం పిఎసిఎస్‌లో క్రాప్ లోన్ తీసుకుని రెన్యువల్ సమయంలో రూ. 50 జనతా ఇన్సూరెన్స్ చెల్లించినందుకు ప్రమాద బీమా రూ. 2 లక్షల చెక్కును అతడి భార్యకు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి గీతారామ్మోహన్‌రెడ్డి, జడ్పిటిసి గుట్టూరు శ్రీరాములు, శ్రీనివాసులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో ట్రాన్స్‌కో ఎఇ మృతి

అగళి : మండల విద్యుత్ ఎఇగా పని చేస్తున్న శ్రీనివాసరావు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. ఈయన 6 నెలల నుంచి అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన మృతి పట్ల సిబ్బంది సంతాపం తెలిపారు.

టిడిపి నేత మృతికి మాజీ ఎమ్మెల్యే సంతాపం

అమరాపురం : మండల పరిధిలోని విరుపాసముద్రం గ్రామానికి చెందిన టిడిపి యువ నేత, మాజీ డీలర్ శ్రీనివాస్ శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కె.ఈరన్న ఆ గ్రామం వెళ్లి శ్రీనివాస్ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అతడి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ తరపున సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఆయన వెంట శివరుద్రప్ప, మండల్ కన్వీనర్ గణేష్, మంజునాథ, గోవిందప్ప, కెంచప్ప, బుజ్జి, ప్రకాష్, శివ, గంగప్ప ఉన్నారు.

పాఠశాలలకు వంట సామగ్రి పంపిణీ

లేపాక్షి : మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్నం భోజనం చేయడానికి శుక్రవారం వంట సామగ్రి, పాఠశాల, టాయిలెట్ క్లీనింగ్ టూల్స్ అందజేశారు. కార్యక్రమంలో ఎంఇఒ నాగరాజునాయక్, హెచ్ఎం, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు టిడిపి విస్తృతస్థాయి సమావేశం

పుట్టపర్తి అర్బన్ : స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం(నేడు) నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుందని 6 మండలాల కన్వీనర్లు, వివిధ విభాగాల ఇన్‌ఛార్జులు, అనుబంధ సంఘాల నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

ప్రజల చెంతకే వైద్యం

గోరంట్ల రూరల్ : సిఎం జగన్ పాలనలో ప్రజల చెంతకే వైద్యం అందుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి విజయకుమార్‌రెడ్డి సూచించారు. మండల పరిధిలోని కమ్మవారిపల్లి జడ్పి హైస్కూల్ ఆవరణలో శుక్రవారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి మణిశివశంకర్‌రెడ్డి, ఐసిడిఎస్ అధికారిణి రజిత, శివమణిరెడ్డి, ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, డీలర్ అంగడి నారాయణరెడ్డి, వైసిపి నాయకులు వెంకట రంగారెడ్డి, రామిరెడ్డి, రంగారెడ్డి, పాల్గొన్నారు.

కళ్యాణ మండపం నిర్మాణానికి విరాళం

మడకశిర : రొళ్ల మండల పరిధిలోని కాల్వేపల్లి గ్రామంలో వెలసిన లక్ష్మీరంగనాథస్వామి ఆలయ ఆవరణలో నిర్మించనున్న కళ్యాణ మండపానికి ఇదే గ్రామానికి చెందిన రంగనాథ్‌గౌడ్ కుమారుడు బెంగళూరులో ఉంటున్న సత్యనారాయణరెడ్డి కుటుంబ సభ్యులు శుక్రవారం రూ.25 వేలు విరాళం అందజేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు రాజన్న, శ్రీరంగప్ప, తిమ్మప్ప, సిద్ధప్ప, రమేష్ తెలిపారు. కళ్యాణ మండపానికి దాతలు సహకారాలు అందించాలని నిర్వాహకులు కోరారు.



విరాళం అందజేస్తున్న దాత

విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి-బత్తలపల్లి

గామీణ ప్రాంతాల్లో లో ఓల్టేజీ సమస్యను అధిగమించేందుకు చిన్న సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని అప్పరాచెరువు గ్రామంలో రూ. 2.5 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాబోయే 3 నెలల్లో మరో 3 సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో పంచాయతీకి ఓ సబ్‌స్టేషన్ పెట్టే అవకాశం ఉందన్నారు. జిల్లాకు 40 సబ్ స్టేషన్లు మంజూరు కాగా అందులో ధర్మవరం నియోజక వర్గానికి 4 వచ్చాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లాలో రూ. 1,230 కోట్లతో 50 ఫీడర్లు ఏర్పాటు చేస్తున్నాయన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యేకి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.



విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

కార్యక్రమంలో విద్యుత్ ఇంజినీర్లు ఎస్.సురేంద్ర బాబు, డిఇఇ రఘు, ఇఇ రమేష్, ఎఇలు శివయ్య, ప్రతాప్, తహశీల్దార్ యుగేశ్వరీదేవి, ఎంపిడిఓ సాయిమనోహర్, సర్పంచి శారదమ్మ, వైసిపి మండల కన్వీనర్ జయరాం రెడ్డి, అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాస్ రెడ్డి, కమతం ఈశ్వరయ్య, బండి వీరనారప్ప, రంగారెడ్డి, నడిమింటి శేషు, కరీంసాబ్, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

ప్రజాశక్తి-కొత్తచెరువు

కర్నాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఈఎస్ వెంకటేష్, ప్రాంతీయ కార్యదర్శి బేల అంజి డిమాండ్ చేశారు. కొత్తచెరువులో శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో 13 మంది కూలీలు దుర్మరణం చెందారని, ఒక్కో కుటుంబానికి రూ. 50 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో భూ పోరాట సమితి కన్వీనర్ ముత్యాలు, పెద్దన్న, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఈఎస్ వెంకటేష్, అంజి

8న విద్యాసంస్థల బంద్

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం నవంబర్ 8వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని విద్యార్థి, యువజన సంఘాల పిలుపునిచ్చాయి. స్థానిక ప్రభుత్వ ఎస్సీ వసతి గృహంలో శుక్రావారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పాల్గొని పలు విషయాలపై చర్చించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ వైఖరిని ఎండగట్టేందుకే బంద్‌కు పిలుపునిచ్చామని, అందరూ సహకరించాలని కోరారు. కడప ఉక్కు పరిశ్రమపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని వెంటనే తెలపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, ఎఐఎస్ఐ, ఎఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

గెలుపే ధ్యేయంగా పనిచేద్దాం

ప్రజాశక్తి-హిందూపురం

త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టేలా నియోజకవర్గం నుంచి పోటీచేసే బాలకృష్ణను అత్యధిక మెజార్టీ వచ్చేలా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని టిడిపి సమన్వయకర్త శ్రీనివాసరావు, హిందూపురం పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి అంబాకా లక్ష్మినారాయణ, పార్టీనాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఆర్ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో పార్టీ నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశం పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని పథకాల గురించి క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, పార్టీ నాయకులు కొల్లకుంట అంజినప్ప, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, నాగరాజు, నాయకులు బేవినహళ్లి ఆనంద్, రామాంజినమ్మ, పరిమళ, చంద్రమోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'నిజం గెలవాలి' యాత్రకు మద్దతు

హిందూపురం : టిడిపి అధినేత చంద్రబాబు భార్య భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి యాత్రకు స్థానిక టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. ఈ మేరకు వారు శుక్రవారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో ప్ల కార్డులు ప్రదర్శిస్తు, వైసిపికి వ్యతిరేకంగా నినదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజక వర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, నాయకులు అంబికా లక్ష్మినారయణ, అంజినప్ప, చంద్రమోహన్ యాదవ్, హిదయాతుల్లా, అమర్నాథ్ పాల్గొన్నారు.

చంద్రబాబుపై ఎంపీ మాధవ్ అనుచిత వ్యాఖ్యలు తగదు

ప్రజాశక్తి-పెనుకొండ

ఎంపి మాధవ్‌కు మతిభ్రమించి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ ఫైర్ అయ్యారు. పట్టణంలోని తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ 2024లో మాధవ్, వైసిపి ప్రజాక్షేత్రంలో కొట్టుకుపోతారని జోస్యం చెప్పారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎంపి మాధవ్‌పై కేసు నమోదు చేయాలని ఎస్ఐ రాజేష్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాధవ నాయుడు, వెంకటరమణ, శ్రీరాములు, ఆంజనేయులు, నరసింహులు, ప్రసాద్, త్రివేంద్రనాయుడు, మంజునాథ్, గోపాల్, ముద్దన్న, గోవిందప్ప, పోతన్న, అంజినప్ప, వెంకటేష్ పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : టిడిపి అధినేత చంద్రబాబుపై ఎంపి గోరంట్ల మాధవ్ చేసిన వ్యాఖ్యలపై టిడిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రేగాటిపల్లి వరదరాజులు మండిపడ్డారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాధ్యతాయుత ఎంపి పదవిలో ఉంటూ నోటికి ఏది వస్తే అది మాట్లాడటం మాధవ్ కు తగదన్నారు. ఇలాగే మాట్లాడితే నీ ఇంటిని ముట్టడించి అనంతపురం జిల్లా దాటే వరకూ తరిమి కొడతామని హెచ్చరించారు.

పాత్రికేయుడిపై దాడి అమానుషం

ప్రజాశక్తి-గోరంట్ల

పట్టణంలో శుక్రవారం పాత్రికేయుడు ఈశ్వర్‌పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేయడం అమానుషమని, దాడిని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు వేర్వేరు ప్రకటనల్లో తీవ్రంగా ఖండించాయి. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పెద్దన్న మాట్లాడుతూ దాడి వెనుక పూర్వాపరాలను అధికారులు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శంకర్ నారాయణ పోలీసులను కోరారు. టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి దాడి హేయమైన చర్య అన్నారు. పెనుగొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి నరసింహులు మాట్లాడుతూ జర్నలిస్టుపై దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. దాడిని ఖండించిన వారిలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, రాష్ట్ర వాల్మీకి/ బోయ కార్పొరేషన్ ఛైర్మన్ పొగాకు రామచంద్ర, సీనియర్ జర్నలిస్టు, చిన్న పత్రికల సంఘం ఎడిటర్ల అసోసియేషన్ జిల్లా కన్వీనర్ తమ్మిశెట్టి వెంకటరమణ, తదితరులు ఉన్నారు.

జర్నలిస్టుపై దాడికి ఎమ్మెల్యేకి సంబంధం లేదు

పాత్రికేయుడు ఈశ్వర్‌పై జరిగిన దాడితో ఎమ్మెల్యే శంకరనారాయణకు కానీ, వైసిపి నాయకులకు కానీ ఎలాంటి సంబంధం లేదని వైసిపి మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప, సింగిల్‌విండో డైరెక్టర్ శంకర్‌రెడ్డి, ఉప సర్పంచి రాజారెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ నూర్ మహమ్మద్ ఎంపిపి ప్రమీలమూర్తి, మండల అగ్రి ఛైర్మన్ రామకృష్ణారెడ్డి తెలిపారు.

హాకీ క్రీడాకారిణికి సన్మానం

ప్రజాశక్తి-సోమందేపల్లి

ఇటీవల జరిగిన ఛాంపియన్‌షిప్ సబ్ జూనియర్స్ ఉమెన్ హాకీలో గోల్డ్ మెడల్ సాధించిన బాలిక మధురిమబాయ్‌ని శుక్రవారం వైసిపి నాయకులు రమాకాంతరెడ్డి, సోమందేపల్లి సర్పంచి గంగాదేవి నరసింహమూర్తి సన్మానించారు. స్థానిక వినాయక్‌నగర్‌లో నివాసం ఉంటున్న మటన్ సెంటర్ నిర్వాహకుడు రవి నాయక్, రేణుకబాయ్ చిన్న కూతురు మధురిమబాయ్ ఆర్‌డిటి సంస్థలో శిక్షణ పొంది ఎపి జట్టులో స్థానం సంపాదించింది. ఈ నెల 24వ తేదీ చెన్నైలో తమిళనాడుతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు కింద గోల్డ్ మెడల్ సాధించింది. విషయం తెలుసుకొన్న రమాకాంత్‌రెడ్డి విద్యార్థిని ఇంటికెళ్లి సన్మానించి రూ. 10 వేలు అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నరసింహమూర్తి, ఈడిగ వేణుగోపాల్, పార్థసారథిరెడ్డి, గోవిందమ్మగారి శ్రీనివాసులు, ఆదిమూర్తి పాల్గొన్నారు.



మధురిమబాయ్‌ని సన్మానిస్తున్న రమాకాంత్‌రెడ్డి

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

కర్నాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను శుక్రవారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పరామర్శించారు. కొండకమర్ల పంచాయితీ నవాబుకోట గ్రామానికి చెందిన దంపతులు అగిశం సుబ్బమ్మ, అగిశం వెంకటనారాయణ, సున్నంపల్లి పంచాయతీ మలకవారిపల్లి గ్రామానికి చెందిన వర్గన్నగారి నారాయణ మృతదేహాలకు పూలమల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కొంత ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వం తరపున మృతుల కుటుంబాలకు రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియా అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ ఛైర్మన్ శ్రీనివాసులు, మైనార్టీ అధ్యక్షులు షామీర్‌బాషా, మండల కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, అశ్వత్థరెడ్డి, రామసుబ్బారెడ్డి ఉన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పరామర్శించారు. అనంతరం సున్నంపల్లి పంచాయితీ మహమ్మాదాబాద్ క్రాస్‌కి చెందిన వాలంటీర్ గంగరాజు కొన్నిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి రూ.10 వేలు అందజేశారు.

సోమశేఖర్‌రెడ్డి ఆర్థిక సాయం

కర్నాకటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొండకమర్ల పంచాయతీ నవాబుకోట గ్రామానికి చెందిన దంపతులు అగిశం వెంకటనారాయణ, సుబ్బమ్మ కుటుంబాలను వైసిపి సిఇసి సభ్యులు డాక్టర్ కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి



ఆర్థిక సాయం అందజేస్తున్న సోమశేఖర్‌రెడ్డి

విద్యుత్ ఎల్‌టి లైన్ మార్చండి

లేపాక్షి : పాత లేపాక్షి, పిల్లిగుండ్ల కాలనీ మధ్యలో లేపాక్షి నుంచి చిలమత్తూరుకి ఏర్పాటు చేసిన ఎల్‌టి లైన్‌ను మార్చాలని కోరుతూ శుక్రవారం తహశీల్దార్ బాబుకి, విద్యుత్ శాఖ అధికారి వెంకటేశ్వర్లుకి గ్రామస్తులు వినతి పత్రాలు అందజేశారు. వారు మాట్లాడుతూ గ్రామంలో చాలా ఏళ్లుగా వంద లాది కుటుంబాలు ఎల్‌టి లైన్ కింద ఇళ్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నాయన్నారు. ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా లైన్‌ను మార్చాలని కోరారు. అధికారులు మాట్లాడుతూ ఈ సమస్యను ఉన్నతధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి అంజిరెడ్డి, రాముస్వామి, వేణుగోపాల్ రెడ్డి, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ప్రజలు జ్వరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని పిహెచ్‌సి సిబ్బంది సూచించారు. పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బత్తలపల్లి, పెడబల్లి గ్రామాల్లో శుక్రవారం వారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, పౌష్టికాహారం తీసుకుంటూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ప్రతి ఫ్రైడేని డ్రైడేగా పాటిస్తూ దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఒ నగేష్, సూపర్‌వైజర్ వెంకటరమణ, సత్యమ్మ, రాధ, సుస్మిత, రాజశేఖర్, లక్ష్మీదేవి, పద్మావతి, వాణీబాయి తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోండి

అగళి : సొసైటీ బ్యాంకులో రైతులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని ఛైర్మన్ జయరామప్ప సూచించారు. స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకులో శుక్రవారం సొసైటీ బ్యాంకు అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించగా ఛైర్మన్‌తో పాటు బ్యాంకు మేనేజర్ జయరాం చౌదరి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. సిఇఒ భోజన్న మాట్లాడుతూ సొసైటీ బ్యాంకులో అర్హత ఉన్న రైతులకు ఫోర్ వీలర్, టూ వీలర్, క్రాప్, తదితర లోన్లు ఇస్తామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో గోవిందరెడ్డి, సూపర్‌వైజర్ పాపిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కల్వర్టుల మరమ్మతులు చేపట్టాలి

ప్రజాశక్తి-కొత్తచెరువు

మేజర్ గ్రామపంచాయతీలో పలు వీధుల్లో మురికి నీటి కాలువలపై కల్వర్టులు దెబ్బతిన్నాయని, తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరుతూ శుక్రవారం మానవ హక్కుల సంఘం నాయకులు పాపన్న ఇఒఆర్‌డి సిద్ధారెడ్డికి వినత పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ముస్లిం కాలనీలోని ఉర్దూ పాఠశాల ముందు, ఎస్సీ కాలనీలో గంగమ్మ గుడి వద్ద మేదర వీధిలో జామియా మసీదు వద్ద, వడ్డెర వీధిలోనే నాగులకట్ట వద్ద కల్వర్టులు పూర్తిగా దెబ్బతిన్నాయని వీటికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఉర్దూ పాఠశాలలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చేతికందే ఎత్తులో ఉందని, తక్షణమే మార్చాలని కోరారు. ఆయనతో పాటు వేణుగోపాల్, రామచంద్ర, ఆంజనేయులు, రాజారెడ్డి, తదితరులు ఉన్నారు.

నేరాలు ఘోరాలు

పాత్రికేయుడిపై దాడి

గోరంట్ల : పట్టణంలోని చంద్రశేఖర్ థియేటర్ సమీపంలో శుక్రవారం సీమవార్త పాత్రికేయుడు ఈశ్వర్‌పై గుర్తుతెలియని వ్యక్తులు కట్టెలతో తీవ్రంగా దాడి చేసి గాయపరిచారు. దీంతో అతడిని కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో బెంగళూరుకు తీసుకెళ్లినట్లు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సీసీ కెమెరాలను పరిశీలించారు. వివిధ కోణాల్లో విచారిస్తున్నారు. ఈ దాడిని వివిధ పార్టీల నాయకులు, ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు.



ఈశ్వర్‌కు చికిత్స చేస్తున్న దృశ్యం

కర్నాటక మద్యం స్వాధీనం.. తెలంగాణ వాసి అరెస్టు

గోరంట్ల రూరల్ : కర్నాటక నుంచి అక్రమంగా తెలంగాణకు మద్యం తరలిస్తుండగా ఒకరిని అరెస్ట్ చేసి మద్యంతో పాటు ఓ కారు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు. గురువారం రాత్రి 11 గంటల సమయంలో మండల పరిధిలోని పాలసముద్రం వద్ద బెంగళూరు-హైదరాబాద్ జాతీయ రహదారిపై తనిఖీలు చేపట్టి తెలంగాణలోని గద్వాల్ జిల్లా ఉండవల్లి మండలం బొంకూరు గ్రామానికి చెందిన వడ్డే హనుమంతు కుమారుడు వడ్డే ప్రతాప్(36) కారులో అక్రమంగా కర్నాటక మద్యం తరలిస్తుండగా అరెస్టు చేశామన్నారు. అతడిపై కేసు నమోదు చేసి, పెనుకొండ కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా పని చేసిన కానిస్టేబుళ్లు వెంకటేష్, కరుణాకర్‌రెడ్డి, సిద్దులను సిఐ అభినందించారు.

మద్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం

పుట్టపర్తి రూరల్ : మద్యం అక్రమ రవాణాపై సెబ్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. శుక్రవారం జరిపిన దాడుల్లో పెద్దఎత్తున మద్యం, వాహనాలను సీజ్ చేశారు. తూముకుంట ఇన్‌స్పెక్టర్, సిబ్బంది తెల్లవారుజామున మాటు వేసి ఓ కారుతో పాటు కర్నాటక మద్యం స్వాధీనం చేసుకుని హిందూపూరం స్టేషన్‌లో అప్పగించారు. హిందూపూరం సెబ్ స్టేషన్ పరిధిలో ఇద్దరిని అరెస్టు చేసి కర్నాటక మద్యం, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. కొడికొండ చెక్ పోస్ట్ సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టి ఒకరిని అరెస్టు చేసి కర్నాటక మద్యం, ఓ స్కూటీని స్వాధీనం చేసుకున్నారు.

దిగుబడి రాని వేరుశనగ

ప్రజాశక్తి-మడకశిర

ఈ ప్రాంతంలో ప్రధానంగా సాగు చేసిన వేరుశనగ పంటలో సరైన దిగుబడి రాకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట సాగు చేయగా ఆశించిన దిగుబడి రాకపోవడం తో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విధి లేని పరిస్థితుల్లో పంటను తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు పేర్కొంటున్నారు. మండల పరిధిలోని జమ్మానిపల్లి గ్రామంలో రైతు హనుమంతారాయప్ప 4 ఎకరాల్లో వేరుశనగ పంట సాగుచేశాడు. పంట కాలం పూర్తయినా వర్షం కురవకపోవడంతో ట్రాక్టర్‌తో దున్నారు. పంట ప్రారంభం నుంచి కోత వరకూ రూ. 80వేలు ఖర్చు అయిందని, దిగుబడి ఏమాత్రం రాకపోవడంతో పెట్టుబడి, శ్రమ మట్టిపాలైందని వాపోయాడు. ఏటా వేరుశనగ పంటలో నష్టాలే వస్తున్నాయని దీంతో అప్పులపాలయ్యా మని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.



కాయలు లేని వేరుశనగ మొక్కలు చూపుతున్న రైతులు

న్యాయం చేయాలని వేడుకోలు

ప్రజాశక్తి-కొత్తచెరువు

అన్ని అర్హతలు ఉన్న తన భార్య యమునకు అంగన్వాడీ కార్యకర్త ఉద్యోగం ఇవ్వాలని స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన వైసిపి నాయకులు సాయిప్రసాద్ కోరాడు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఆర్‌డిటి పాఠశాల ఆవరణలో 'జగనన్నకు చెబుదాం' ప్ల కార్డు చేతపట్టి నిరసన తెలిపారు. యమున కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో చాలా ఏళ్లుగా ఆయాగా పని చేస్తుందని, ఇక్కడ ఉన్న అంగన్వాడీ కార్యకర్తకి సూపర్‌వైజర్‌గా ఉద్యోగోన్నతి రావడంతో ఆ స్థానం ఖాళీ ఏర్పడిందన్నారు. ఈ పోస్టును యమునకు ఇవ్వకుండా బుక్కపట్నం మండలంలోని పాముదుర్తి గ్రామానికి చెందిన మహిళకు అధికారులు కేటాయించారన్నారు. పలుమార్లు ఐసిడిఎస్ కార్యాలయంలో అర్హత కలిగిన సర్టిఫికెట్లను అందజేసి జిఒ ప్రకారం యమునకు ఉద్యోగోన్నతి కల్పించాలని కోరినా వారు పట్టించుకోలేదన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరాడు.

విద్యార్థులకు ఇన్విజిలేటర్ శిక్షణ

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణంలోని శ్రీసత్యకపా, రేగాటిపల్లి రోడ్డులోని శ్రీవివేకానంద డిగ్రీ కళాశాలల విద్యార్థులకు శుక్రవారం ఎంఇఒ గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో వేర్వేరుగా ఇన్విజిలేటర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంఇఒ మాట్లాడుతూ సెస్ సర్వేలో భాగంగా ఈ నెల 3వ తేదీ 3, 6, 9 తరగతుల విద్యార్థులకు(ఎంపికైన పాఠశాలలకు మాత్రమే) పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణపై డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వహిస్తారని తెలిపారు. ఈ ఫీల్డ్ ఇన్విజిలేటర్లు ధర్మవరం, తాడిమర్రి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాల్లోని పాఠశాలల్లో సర్వే నిర్వహించేందుకు నియమించబడ్డారని తెలిపారు. ఈ ఇన్విజిలేటర్లు ఆయా పాఠశాలల్లో సర్వే నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్‌లోని రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి, తాడిమర్రి, ధర్మవరం ఎంఇఒలు, సిఆర్‌పి పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులపై కోర్టును ఆశ్రయిస్తాం

ప్రజాశక్తి-ముదిగుబ్బ

కొద్ది రోజులుగా ముదిగుబ్బ పట్టణంతో పాటు చుట్టుపక్కల గల విలువైన ప్రభుత్వ భూముల ఆక్రమణ, భూదందాలు, అక్రమాల్లో రెవెన్యూ అధికారుల నిగ్గు తేల్చడానికి న్యాయస్థానాన్ని ఆశ్రయించునున్నట్లు మాజీ ఎమ్మెల్యే సూరి మద్దతుదారులు నారాయణస్వామి, దేవేందర్‌రెడ్డి తెలిపారు. వారు శుక్రవారం విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన రెవెన్యూ అధికారులు, అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, రెడ్డప్ప, జయకష్ణ, ల్యాబ్ నారాయణస్వామి, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పని సర్దుబాటులో లోపాలను సరిదిద్దండి

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ఉపాధ్యాయుల పని సర్దుబాటులో జరిగిన అసంబద్ధాలను సరి చేయాలని వైఎస్ఆర్‌టిఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాడిశెట్టి శ్రీనివాసులు, పివి రమణారెడ్డి ఆధ్వర్యంలో డిఇఒ మీనాక్షిని కలిసి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు జంషీద్, ప్రతాప్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, శంకర్ నాయక్, భాస్కర్‌రెడ్డి, రామ్మోహన్ పాల్గొన్నారు.

సర్దుబాటు ప్రక్రియ విరుద్ధం : ఎస్ టియు

విద్యాశాఖ వెలువరించిన ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ నిబంధనలకు విరుద్ధంగా చేశారని ఎస్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామ్మోహన్, శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్ కోనంకి చంద్రశేఖర్ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఇష్టారాజ్యంగా చేపట్టిన పని సర్దుబాటు ప్రక్రియను వెంటనే రద్దు చేసి నిబంధనల మేరకు చేపట్టాలని, లేనిపక్షంలో ఉపాధ్యాయ సంఘాలు జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తాయని హెచ్చరించారు.

నానో యూరియా వాడకంతో అధిక దిగుబడి

ప్రజాశక్తి-కొత్తచెరువు రూరల్

పంటలకు నానో యూరియా వాడితే అధిక దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు సూచించారు. మండల పరిధిలోని బైరాపురం గ్రామంలో సాగు చేసిన వరి, మొక్కజొన్న, వేరుశనగ పంట పొలాలను శుక్రవా రం జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ఔటాల రమణారెడ్డి, డిఆర్‌సి ఎడిఎలు సనావుల్లా, విద్యావతి, ఇఫ్కో కంపెనీ ప్రతినిధి కళ్యాణ్, ఎఒ నటరాజ్ పరిశీలించారు. ఔటాల రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఎంతో చేయూతనిస్తోందని, వ్యవసాయాన్ని లాభసాటి చేయడానికి పలు పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఇఫ్కో కంపెనీ ప్రతినిధులు నానో యూరియా వాడే విధానాన్ని రైతులకు వివరించారు. వారి వెంట విఎఎ ప్రతాపరెడ్డి, రైతులు జనార్ధన్‌రెడ్డి, శివారెడ్డి, రఘునాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.